బావిప

రచన

వైద్యుల శ్రీనివాసరావు



ప్రతిష్ఠానము

కురుకూరి సుబ్బారావు సన్,

ప్రొ : సరస్వతీ బుక్ డిపో,

విజయవాడ-1.

 1952 [వెల 0-12-0

ప్రథమ ముద్రణ,
1000 ప్రతులు

రాయసం ప్రచురణలు,
ప్రథమ పుష్పము

సూచన

స్టేజివాక్యాలు యినువ్వనివి :

మిగతా అన్నివాక్యాలు

శ్రీ రాయసం వెంకట రమణయ్యగారివి

అనుమతిలేనిదే ఉపయోగింపరాదు

ఇట్లు,
వైద్యుల శ్రీనివాసరావు

విజయవాడ నిర్మలా ప్రింటర్సునందు,
పరిమి నారాయణమూర్తిచే
ముద్రింపఁబడెను.

అభిప్రాయం

నవయుగమందు వ్రాయనగు నాటకమున్
రచియించినావు బల్
వివరముగాను, యా మటను ఏలుగ
నున్నదికూడ, యిందులో
అవతల త్రోయగాగలుగు హాంశము
వొక్కటియైన లేదు, య
త్యావసరమైన నీ కృషికి యాదర
మబ్బును శ్రీనివాసికన్.

ఇట్లు,
రాయసం

ముఖ్యపాత్రలు

వాసు:— వయస్సు 25.

రామారావుపంతులు:— వాసుతండ్రి. వయస్సు 55.

శ్యామలరావుపంతులు:— శోభతండ్రి. వయస్సు 60.

కుమార్:—
రాజు:— } శోభ స్నేహితులు. వయస్సు 24.

అప్పన్న:— శ్యామలరావుపంతులుగారి యింటి నౌకరు, వయస్సు 50.

శోభ:— శ్యామలరావు పంతులుగారి కుమార్తె. వయస్సు 20.

నా మాట

రోజులు ముందుకు నడుస్తున్నా—అన్నివిధాలా మార్పులు కలుగుతూవున్నా కట్నాలు పుచ్చుకోవడంఅనేది మానడంలేదు.

కొంతమందికి సంతోషం కలిగించేదిఅయినా మరికొంత మందికి బాధాకరమైనదిన్నీ ప్రాణసంకటమైనదిగాను పరిణమిస్తున్నది - యీ కట్నం అనేజాడ్యం.

పెద్దలను గౌరవించటంఅనేది మనకువెన్నతోపెట్టినవిద్య. ఆగౌరవప్రపత్తులు వారిమీదవుంచినందుకు నిలబెట్టుకొనే వాక చక్యమువుండాలి. అదిలేనినాడు వారి అజమాయిషీక్రింద నడిచే వారి ప్రాణాలు క్షీణపడుతూవుంటాయి.

చదువనేది నేటిరోజుల్లో ముఖ్యావసరమేఅయినా దాన్ని వినియోగపరచడంలో ఆవ్యక్తియొక్క విశిష్టత. పట్టాలుతప్పితే డొంకదార్లు పడాల్సివస్తుంది. సరిదిద్దుకునేందుకు చాలాకాలంపడుతుంది.

ఒకపని చేసేటప్పుడు ముందు బాగా పారచూడాలి. తాత్కాలికంగా సంతోషం కలిగించినా జీవితసమస్యే అయిన నాడు కష్టపరంపరలను యెదుర్కోవాల్సివస్తుంది.

పేర్కొనినన్నిటిని మనస్సులో వుంచుకొని జీవితరథాన్ని సరియయిన బాటలమీద నడుపుకుంటేనే గమ్యస్థానం.

ఈ సమస్యను పెద్దలు చాలాకోణాల్లో చూపెట్టారు. ఆనాటినుంచీనాడు కాలం ముందుకు నడిచింది. కాని ఆ సమస్య తీరనిసమస్యే అయి, అనేకరూపాల్లో నృత్యంచేస్తున్నది

నేటి ఈస్వరూపాన్ని వకకోణంలో మీముందు వుంచాను. నేనీనవలకు కృతకృత్యుణ్ణి అయింది — పెద్దలైన మీకు వదిలేస్తున్నాను. విషాదాంతం — అంతమయ్యే నాటకాలు మనసాహిత్యంలో అరుదు. వున్న కొద్దివాటిల్లో నాది వకటిగా నిలుస్తుందనే నమ్మకం నాకు పూర్తిగావుంది.

అయితే....

లోపాలుండవని నేననను. పెద్దలైన మీరు సవరించి సరిదిద్దుతారని ఆశిస్తున్నాను. రచనలో నేనేదైన మీకుకొంత తృప్తిని కలిగించితే అదేచాలునాకు.

సర్వదా మీ ఆదరాభిమానాలకై యెదురుచూచే మీ సహోదరుడు.

ఇట్లు,
వైద్యుల.

బాలిక

1 వ రంగం

(శ్యామలరావు, పంతులుగారియిల్లు, శోభాదేవి గది)

శోభ:—(అలంకరించుకుంటూ) అప్పన్నా. (అటూ ఇటూ తిరుగుతూ వెతుకుతూ వుంటుంది) అప్పన్నా ! సమయానికి వకట్టీ కనబడదు ! (వెతుకుతూ) అప్పన్నా.

అప్పన్న:—(కాఫీకప్పుతో వస్తూ) ఏటమ్మా పిలిసినారా !

శోభ:—గొంతుక పోతున్నది అరచి, అరచి.

అప్పన్న:—నేదమ్మా; కాఫి కలిపినాను కూకేసినారు లగెత్తు కొచ్చినానుగానా ?

శోభ:—ఇక్కడ నెక్లెస్ కనబడదేం ?

అప్పన్న:—ఏటమ్మా ! నెక్లెస్సా ! నాకేటెరుక ! (కాఫీ బల్ల మీదపెట్టి) అదేటమ్మా ! నెక్లెస్సు యీడొగ్గేత్తారా !

శోభ:—స్నానానికి వెడుతూ యిక్కడ వదిలేసినట్లుగుర్తు !

అప్పన్న:—సంపేసినావ్ తల్లీ సంపేసినావు ! ఈ డెట్టుకుంటా రేటమ్మా ! అంతా సూసినారా ! తానాలగదిలో వగ్గేసి నారేమో బాగా సూసినారా !

శోభ:—లేదు.

అప్పన్న:—మరిగైతే నే నెల్లొత్తాను. కాఫీసల్లారిపోగల్దు బేగీ తాగమ్మ. (వెళ్ళుతాడు).

శోభ:—(కాఫీ త్రాగుతూ) ప్చ్. చల్లారిపోయింది. (క్రిందపెట్టి) అలమారులో వుండేమో! (లోపలకు వెళ్ళుతుంది)

అప్పన్న:—(వస్తూ) లేదమ్మా లేదు! (చూచి) ఏదీ తల్లి! సదువుకున్నోళ్ళన్న [illegible] [illegible] [illegible]. ఈ లాటి కొంపలో నౌకరీసేసీ స్టావంటోళ్ళకి పీకమీదకు వస్తాది. ఏడెట్టుకొన్నో కాపడ్నేదని తేరగా కాపాడె నాలా టోడిమీదకి తోసేయగలరు. దినదినగండం నూరేళ్ళాయిస్సు లాంటి యీ నౌకరీసేసేదానికన్నా వగేత్తేనే మంచిది. మరేటిసేత్తాం. నౌకరీవగేత్తే గంజినీళ్ళు నోట్లోకెళ్ళవు. తలాగితే యీ లాటిసాపు లొచ్చిపడిపోతాయి. ఏటిసేత్తాం. (నెత్తి కొట్టుకొని) ఖర్మ, ఖర్మరా బాబు! ఖర్మ.

శోభ:—(గబగబావచ్చి) అప్పన్నా.

అప్పన్న:—ఏటి తల్లి!

శోభ:—చూడు.

అప్పన్న:—సెప్పుతల్లీ బేగిసెప్పు, దొ[illegible]నాదా?

శోభ:—ఏమిటి?

అప్పన్న:—(కంగారుగా) గదిలో [illegible]సు కాపడ్నేదు తల్లి.

శోభ:—ఏమిటది?

అప్పన్న:—నెక్లెస్సు.

శోభ:—అదా! అలమా[illegible]వుంది వే[illegible]నులె!

అప్పన్న:—సంపేసినావు [illegible] [illegible]కొచ్చి [illegible]నాదను కున్నాను.

శోభ:—(నవ్వి) మరిచిపోయాను.

అప్పన్న:—మా మంచిపనిచేసినావు. ఆడొగ్గేసి యీాడల్లా యెతికితే యేడకనుపడుతుంది,

శోభ:—సరెలె గొడవ, దొరికిందిగా !

అప్పన్న:—కనుకనే సరిపోనాది లేకుంటే వస్తువోసోట అనుమానం మరోసోట !

శోభ:—అబ్బబ్బా - అయిపోయిందిగా ?

అప్పన్న:—అయిపోనాది గనకనే యికనైనా సరిగావుండాలనేది.

శోభ:—(చేతిగడియారం చూచి) టైమ్ అయింది.

అప్పన్న:—ఎంతేటి తల్లి ?

శోభ:—రెండున్నర.

అప్పన్న:—బాబుగారికి కాఫీపట్టుకెళ్లాలి. అమ్మా వస్తాను. (వెళ్లబోతాడు)

శోభ:—అప్పన్నా !

అప్పన్న:—(వెనక్కి తిరిగి) ఏంటితల్లి ?

శోభ:—చూడు ఈరోజు నా ఫ్రెండ్సుకు టీపార్టి యివ్వాలి. సరిగా రెండూ ముప్పైఐదు అయింది. వెళ్లుతూ దారిలో వుడ్ లాండ్సులో ఆర్డరిచ్చి వెళ్ళుతాను. ఈలోగా అంటు నేను వచ్చేలోపుగా గదంతా బాగా డెకరేటుచెయ్యి. తెలిసిందా ?

అప్పన్న:—ఎరుకనేదేటి !

శోభ:—జాగ్రత్త ఆలస్యం చేయకు వస్తా. (వెళ్ళిపోతుంది)

అప్పన్న:—మహారాజులు ఇట్టే అనుకుంటారు. ఇట్టే సేస్తారు. గదంతా సద్దాలు ! తలనొప్పి కాసేస్తుంన్నాది. నేనింటికెల్లి తొంగుంటాను. ఎవరుసేస్తారేటి యీసేకరి. (వెళ్తాడు. మళ్ళీవచ్చి) ఇదిగో నే నెల్లుతున్నా బాగాసద్దు-వో జాగరత వస్తున్నా. (వెళ్లిపోతాడు)

(తె ర)

---

2 వ రం గం

(రాజుగది : అప్టుడేటుగా డెకరేట్ చేసివుంటుంది. రాజు సిగిరెట్టు కాలుస్తూ సోఫాలో పేపరు చదువుతూ వుండగా తెర)

రాజు:—(పేపరుచదివి వో మూలపెట్టి) మంచి వుపన్యాసం. పంతులుపేరు అరచేతిమందాన దేశంలో వుందాయి - రిపోర్టరు అక్షరం పొల్లుపోకుండా రిపోర్టుచేశాడు. పేపరు వాడు మూడుకాలాలు నింపాడు. ప్రతివాళ్లు చదువుతారు పంతులు సంఘసంస్కరణ దేశంలో మరోమారు ప్రమోగిపోతుంది. అంతా పంతులుకు బ్రహ్మారథం పడుతారు. (నవ్వి) మోసమంటే యింతకన్నా వేరేయేమీలేదు. ఆచరణలో అవగింజయినా అమలుజరుపలేని యీ పెద్దలు వేదికలమీదయిచ్చే యీ మహోపన్యాసాలకు యెక్కడా పోలిక వుండదు. అల్లుడికి పదివేల రూపాయలు కట్నమిచ్చి కూతురి కన్యచెర విడిపించాడు. కట్నంపుచ్చుకోవద్దని యివ్వవద్దని రోజూ వుపన్యాసాలు దంచుతాడు. చిత్రం ! కట్నాలు వద్దంటూ పుచ్చుకొనేవారూ వున్నారు -

ఇవ్వనద్దంటూ యిచ్చేవారు వున్నారూ - కాని పంతులులాంటి పెద్దల్ని నేనెక్కడా చూడలేదు. అల్లుడ్ని యిల్లరికమంటూ తెచ్చి - కట్నమిచ్చి నందుకు బజారులోకొన్న మట్టిబొమ్మలా చూస్తున్నాడు. అతనూ చదువుకున్నవాడె! తెలివిగలవాడె. మరెందుకు యీలా యిల్లరికానికి అంగీకరించాడో నాకర్థం కావడంలేదు. ఆస్తివుంది - చదువుంది - యిల్లూవాకిలీవుంది - సమస్తమూవుంది యిల్లరికానికి అంగీకరించాడూ అంటే యిందులో ఏదో పరమరహస్యం తెరవెనకాతల వుండాలి. (ఆలోచించి) నాకు తెలిసినంతలో యేమీ కనబడటంలేదు. (బాగా ఆలోచించి) ఆ! తెలిసింది. శోభ కట్నమిచ్చి పుస్తె కట్టించుకున్నదీ అంటే నమ్మతగ్గమాటకాదు.

మూర్తి:—(వస్తూ) రాజు! ఏమిటి నమ్మతగనిమాట!

రాజు:—మూర్తి...దా...దా...సమయానికే వచ్చావు.

మూర్తి:—ఏమిటి సంగతి?

రాజు:—శ్యామలరావు సంగతి.

మూర్తి:—ఏమొచ్చిందిప్పుడు?

రాజు:—రాజమండ్రీలో కట్నాలమీద బ్రహ్మాండమైన వుపన్యాసం యిచ్చాడు.

మూర్తి:—(నవ్వి) ఊ... ఇస్తే!

రాజు:—నీతో చెప్తున్నాను.

మూర్తి:—ఇదేం గొప్పవిషయమనా?

రాజు:—కాదుమరీ! చాలాగొప్పవిషయం.

మూ ర్తి:—నాకేం కనబడటంలేదే ?

రాజు:—అవునుమరీ ! కనబడదు ! కనబడదు ! పోనీమరి చెప్పితే వినబడుతుందా ?

మూ ర్తి:—నాకింకా చెముడు రాలేదు ?

రాజు:—పదివేల రూపాయలు కట్నమిచ్చి- కుమార్తెను కన్యచెరబాపి మూడుముళ్ళూ మెళ్ళో వేయించాడా అల్లుడిచేత—

మూ ర్తి:—ఆడపిల్లలుగన్న తండ్రులు చేసేపనేయిది !

రాజు:—అందరిలాంటి వ్యక్తి కాదయ్యా మనపంతులు. కట్నా లివ్వకూడదంటూ బ్రహ్మాండంగా వుపన్యాసాలిస్తూ తానే యీపని చేశాడెందుకు ?

మూ ర్తి:— స్వానుభవమయితేనేగాని విషయం విపులంగా అర్థం కాదుకనుక అలా చేశాడనుకుంటాను.

రాజు:—అల్లుడ్ని యింట్లో అట్టిపెట్టుకుంటంలోగల అర్థం ?

మూ ర్తి:—వక్కతే కూతురాయె. పెంచిన మమకారంచేత వదిలి వుండిలేక.

రాజు:—(చప్పట్లుకొడుతూ) పంతులు పొరపాటు చేస్తున్నాడు భాష్యకారుడిలా నిన్ను వెంటబెట్టుకొని వెళ్ళుతూవుండ వలసినది !

మూ ర్తి:—జీతం భత్యంలేని యీనౌకరి నాకెందుకు ?

రాజు:—కావాలంటేమాత్రం వస్తుందయ్యా యీ నౌకరీ. అందరకూ ! ఎంతో మేధాసంపన్నుడికోగాని రాదు.

ఇలాంటి పాటకులకు నీవంటి వంత పాటగాండ్లుకూడా తోడు వుంటే సభ రక్తి కట్టిన కడుతుంది.

మూర్తి:—నీవంటి శ్రోత్రలుకూడా వుండాలేమో !

రాజు:—నాలాంటివాండ్లేగనుక శ్రోత్రలుగా వుంటే పంతులు లాంటివాండ్ల నోరు బంద్. నద్దు నద్దు. పంతులులాంటి వాండ్ల వుపన్యాసాలకు నావంటి శ్రోత్రలువుంటే లాభం లేదు. ఆలాంటి కోరికలు కోరకు.

మూర్తి:—అయితే నేనెప్పుడూ కోరనులే.

రాజు:—అల్లుడు......

(శోభ గబగబా వస్తుంది. ఇద్దరిని చూచి).

శోభ:—హల్లో మిష్టర్ రాజు అండ్ మూర్తి గుడ్ మార్నింగ్. ఇద్దరూ ఇక్కడనే వున్నారా !

రాజు:—ప్రత్యక్షంగా కనబడుతుంటేనే ?

మూర్తి:—కాలక్షేపంకోసం రాజుదగ్గరకు వచ్చాను.

రాజు:—కూర్చో ! బాగానేవుంది కాలక్షేపం. నీవుగూడా వుంటే మంచి పసందుగా వుండేది.

శోభ:—కబుర్లతో అలసినట్లున్నారు. కాఫీకి మాయింటికిరండి. పిలవటానికే వచ్చాను.

రాజు:—ఏదో విశేషముండాలి ?

మూర్తి:—కాఫీకి విశేషమేమిటి ?

రాజు:—ఇది ప్రత్యేక ఆహ్వానం కాదుగా !

మూర్తి:—శోభ పిలుస్తున్నదంటే నాకేం కొత్త కనబడటం లేదు.

రాజు:—అభిమానం అలా అనిపిస్తుందిలే.

శోభ:—నేను వెళ్లుతున్నాను. తొందరగారండి, మర్చిపోవద్దు. ఎంత యర్లీగావస్తె అంత మంచిది.

రాజు:—పంతులుగారు వున్నారా ?

మూర్తి:—సినిమా ప్రపోజల్ గూడా వుందా ?

రాజు:—కర్ణుడులేని భారతమా ! అన్నట్లు టీపార్టీ అనంతరం సినిమా, సోషల్ లైఫ్‌లో యిది మామూలేగా.

శోభ:—నేనువస్తాను. త్వరగారండేం ? (వెళ్ళుతుంది)

రాజు:—రడీయేనా మూర్తి.

మూర్తి:—డ్రసువేసుకొనివస్తాను.

రాజు:—ఓ. అయాం సారి.

మూర్తి:—వస్తా. (వెళ్ళిపోతాడు).

రాజు:—(సిగరెట్టు వెలిగించి పొగవదులుతూ లోపలకు వెళ్లుతాడు).

(తెర)

3 వ రం గం

శ్యామలరావు పంతులుగారి యిల్లు.

(వాను అన్నీ సర్దటం అయిపోతుంది. టేబిల్ మీదమాత్రం సర్దుతూ వుంటాడు. శోభ-గబగబా వస్తుంది).

శోభ:—ఇంకా కాలేదూ ? పట్టి (బూటువు వొరికావు.

ఎప్పుడనంగా చెప్పాను. ఇంతమటుక్కూ తెమలకపోతివి. అందరూ వచ్చేస్తున్నారు. మామంచివాడివే దొరికావు.

వాసు:—(మాట్లాడడు. తలవంచుకునే పనిచేస్తూవుంటాడు).

శోభ:—నీకే చెప్పేది సర్దినంతవరకూ చాలు. ఫలహారాలు పట్టుకొనిరా.

వాసు:—(కదలడు. అలానేవుంటాడు).

శోభ;—సత్యాగ్రహం చేయదలచుకున్నావా? యెదురు తిరగడంకూడా నేర్చుకున్నావే! లేనివాడివని తెచ్చినందుకు మాబాగానే చేస్తున్నావ్. ఊఁ. నడు. పట్టుకొనిరా. ఇస్ అబ్బా. (అంటూ సోఫాలో కూర్చుంటుంది

వాసు:—(అక్కడనే నిలబడుతాడు.)

శోభ:—నలుగురిలోను అప్రతిష్టమారి పనులు. ఏమనుకుంటారూ అందరూ వస్తే. మేనమ్మ తెలియచంటాడు. గేలి చేస్తారు. నన్ను పదిమందిలోనూ అవమానం చేయదలచుకున్నావన్నమాట. స్కాండ్రల్. ఫాదరుతో చెప్పి నిన్ను డిస్మిస్ చేయిస్తా. బ్లడీఫూల్. రోగ్. యీడియట్.

వాసు:—(తల యెత్తకుండానే) అయిందా. అవు అక్కడితో.

శోభ:—మాటకుమాట చెప్తుతున్నావే. నీవు నీవంటున్నావే మంచీ చెడ్డా ఆలోచించకుండా.

వాసు:—(తలవంచుకొనే) మాటలంటేపడరు యీరోజుల్లో యెవ్వరూ.

శోభ:—అంత పౌరుషం కలవాడివి మాటపడకుండా పనులు చేసుకోవాలి.

వాసు:—చేతనైనంతవరకూ చేస్తూనేవున్నాను.

శోభ:—ఏమిటి చేసింది. మధ్యాన్నం చెప్పాను పిలవటానికి వెళ్లుతూనూ. ఇప్పుడు ఐదు అయింది. తిరిగి నేనువచ్చాను. పనికాలేదు ఏంచేస్తున్నావు యింతసేపూను? పనిచేయలేదంటే తప్పా? కంచెడీడుస్తావే.

వాసు:—అదే నద్దన్నాను. చేతనైనట్లు చేస్తున్నాను. ఇష్టముంటే చేయించుకోవాలి. కష్టమైతే వెళ్ళిపొమ్మనాలి. నోటికి వచ్చినదంతా వాగుతె ఇక్కడెవ్వరూ కూర్చోలేరు పడటానికి. పడవలసిన అవసరంకూడాలేదు. కూటికి పేదలమే అయినా కులానికికాదు

శోభ:—నీ నౌకరీ అక్కరలేదు. తక్షణంనడు యీయింట్లోంచి.

వాసు:—ఆవిషయం బాబుగారు చెప్పాలి. నీవెవతెవు చెప్పడానికి. నన్ను ఆయనే నియమించారు. ఆయనకే నేను చేకరీ చెయ్యాలి. మానమన్నా - మానొద్దన్నా ఆయనకే అధికారమున్నదికాని - నీకులేదు.

శోభ:—(కూర్చున్నదల్లా లేచి, కంచీ పట్టుకొచ్చి). ఏమిటన్నావ్. నాకధికారంలేదు, తెలుస్తుంది. (అని కంచియెత్తుతుంది. వాసు వంచినతల యెత్తుతాడు. శోభ యెత్తిన చెయ్యి కిందకు వదిలివేసి) మీరా!

వాసు:—ఔను నేనే శోభ.

శోభ:—వాడెక్కడకు వెళ్ళాడు ?

వాసు:—సుస్తీగావున్నదని యింటికి వెళ్లిపోయాడు. నీపని ఆగి పోతుందని నేనే చేస్తున్నాను.

శోభ:—Dame shame.

వాసు:—Never mind.

శోభ:—Great Insult.

వాసు:—When I am not minding.

శోభ:—You please.........

(బయట శోభ శోభ అని కేక).

శోభ:—Please don't come inside.

వాసు:—Are you feeling to say that I am your husband?

శోభ:—Not that.

వాసు:—Then ?

శోభ:—I say you please... ..

వాసు:—May I ask them to coem inside.

(మళ్ళీ బయట శోభ శోభ అని కేక).

శోభ:—నీటుగా డ్రస్ చేసుకోండి. అందరికీ ఇంటర్ డ్యూస్ చేస్తాను.

వాసు:—Dame shame.

శోభ:—Why?

వాసు:—నీట్‌డ్రస్ వుంటేగాని వాళ్లంతా నన్ను నీ హజ్ బెండ్ అనుకోరనుకుంటాను.

శోభ:—నలుగురిలోను ఇంత అస్లీగా...

వాసు:—ఆ మెరుగులన్నీ కల్పితాలు. ఇదే యదార్థమైన జీవితం. నాకెందుకు ? నీవే Show చేసుకో.

శోభ:—అర్ధాంగిని! ఆమాత్రం నామాటవినాలి.

వాసు:—అర్ధాంగివేం ఖర్మం. నీహక్కుకోసం నీవు పోట్లాడి నన్ను నీయింట్లో అట్టిపెట్టుకున్నప్పుడు. You got full rights. I am your most obedient servent.

శోభ:—ఎప్పుడూ ఎత్తిపొడుపు మాటలేనా ? నలుగురూ వస్తున్నారు. Make hast. Get up.

వాసు:—Sorry. నీకోసం భర్తగా నూతన మెరుగుల్లో కనబడలేను.

శోభ;—వినరన్న మాట నామాట. సర్వెంటులా తయారా అవడంలో నామర్దా లేదా ?

వాసు:—ఆదృష్టితోనే నన్ను నీవుచూస్తున్నావుగనుక. తప్పు లేదు.

శోభ:—ఇప్పుడు భర్తగా నామాట నిలబెట్టమంటున్నాను.

వాసు:—భర్తగా నీవు నన్ను గౌరవించటం నేర్చుకొనేంత వరకూ...

శోభ:—నేనేం లోటుచేశాను?

వాసు.—Money makes many things అన్నట్లు డబ్బుతో పుట్టావు. డబ్బుతో పెరిగావు. డబ్బుతో తిరుగుతున్నావు. డబ్బుతో భర్తనుకొన్నావు. అందుకనే నన్ను బానిసగా ట్రీట్ చేస్తున్నావు యీమాటమీదనే నన్ను యిక్కడికి పోట్లాడి తీసుకొచ్చావు. And you are giving me the same treatment.

(బయట శోభశోభ అనికేక).

శోభ:—నాసంతోషాన్నంతా చంపేశారు.

వాసు:—Who am I.

శోభ:—You are a man.

వాసు:—Yes. Everybody says like that, but.

శోభ:—What but but but.

వాసు:—Shall I go and call them.

శోభ:—Shame.

వాసు:—To whom ?

శోభ:—Thanks please go inside.

వాసు:—Going. Going. Please note. They are waiting. (అని వెళ్లిపోతాడు).

(బయట శోభ శోభ)

శోభ:—Comming Comming. (అనివెళ్లి స్నేహితుల్ని కుమార్, రాజుల్ని వెంటబెట్టుకొస్తుంది. అంతా ఫలహారాలు తీసుకుంటూవుంటారు).

కుమార్:-కంగ్రాచులేషన్సు మిస్ శోభ !

రాజు:-I t o.

శోభ:-Thanks.

కుమార్:-By the by where is your Mr......

రాజు:-I think you are not laving him.

శోభ;-(నవ్వుతూ) సిల్లీ.

కుమార్:-I see.

రాజు:-Where is your farther ?

కుమార్:-Gone out.

(శ్యామసుందరావు, పంతులు వస్తూ)

శ్యా:-Come in. చూచారా పంతులుగారు మాఅమ్మాయి M. A. 1 st న Pass అయింది,

శోభ:-నమస్తే.

పంతులు:-(అందుకొని) నాట్ నెక్స్ట్.

శ్యామల:-చూస్తున్నా కాలేజీల్లో లెక్చరరుగా వుండమని డైలీ ఇంటర్వ్యూమీద లెటర్సు వచ్చిపడుతున్నాయి, నేను చిన్నతనంలోనే యం. ఏ. ప్యాసయ్యాను, వెంటనే గవర్న మెంటు ఆర్ట్సు కాలేజీలో లెక్చరరుపోష్టు వచ్చింది! అప్పటి నుంచి ఏడేళ్ళు అహోరాత్రులు కొన్నివేలమంది యువకుల్ని తయారు చేశాను.

పంతులు:-జగద్విదితమయిన విషయమే.

శ్యామల:—ఆరోజుల్లో నేను లెక్చరరుగా పనిచేసేరోజుల్లో కుర్రకారు, అటు తండ్రిమాట యిటు నామాట శిలాక్షరంగా పాటించేవారు. అందుకనే వాళ్ళకీనాకు పేరుప్రతిష్టలు వచ్చాయి.

పంతులు:—యిప్పటికైనా జంతా అదో మోస్తరు.

కుమార్:—క్షమించాలి.

రాజు:—ఆకాలం వేరు యీకాలం వేరు.

శ్యామల:—అవునోయ్ ఆరోజుల్లో నేను లెక్చరరుగా పనిచేసే రోజుల్లో -

శోభ:—నాన్న - గుడ్ యర్తు అనే సినిమా సరస్వతిలో నేటి నుంచి మొదలు. టయిమయింది వెళ్ళి వస్తా, గెటప్ మిస్టర్ కుమార్.

కుమార్:—కమింగ్

(రాజు, కుమార్, శోభ, వెళ్ళిపోతారు)

శ్యామ:—ఆరోజుల్లో నేను లెక్చరరుగా పనిచేసేరోజుల్లో (పోస్టుజవాను వుత్తరాలుయిచ్చి వెడతాడు ఒక్కొక్కటె చూస్తూ వుంటాడు)

పంతులు:—వస్తా శ్యామల రావుగారు (అని వెడతాడు)

శ్యామ:—(వుత్తరాలు చూస్తూ) మంచిది.

(కుర్రాడు న్యూసుపేపరుయిచ్చి వెడతాడు. వుత్తరాలు ఒకమూల పెట్టి పేపరు చదువుతూ వుంటాడు.)

అప్పన్న:—(కాఫీకప్పుతో వస్తాడు. బల్లమీద పెడతాడు) బాబు కాఫీ సల్లారిపోగల్దు.

శ్యామ:—అక్కడ పెట్టిపో.

అప్పన్న:—పుసగు లేటయిన పడిపోగలవు బాబు.

శ్యామ:—(విసుగ్గా) నీవక్కడ పెట్టిపోరా.

అప్పన్న:—సప్పంగ సల్లారిపోనాదిబాబు.

శ్యామ:—(కోపంగా) పోతావా పోవా.

అప్పన్న:—బాబు !

శ్యామ:—యుద్ధవార్తలు మంచిరసకందాయంలో వున్నాయి నన్నవసరంగా డిష్టర్బ్ చేయకు.

అప్పన్న:—ఏటిబాబు యుద్ధమా ! మరిగయితే మల్లీవచ్చిపడి పోనాదేటి బాబు.

శ్యామ:—అవునురా యిది మరోయుద్ధం.

అప్పన్న:—బాబు ఆలకేటి వుబుసుపోదా ?

శ్యామ:—అవేనో రాచకీయాలు.

అప్పన్న:—ఏటుద్ధమో కాట్నకుక్కనాగు పొద్దత్మానం పోటాశేటి బాబు.

శ్యామ:—అధికారం కావాలోయ్ యీరోజుల్లో ప్రతివాడికి.

అప్పన్న:—ఏటధికారమో సచ్చిపోతున్నాం.

శ్యామ:—నీకేం వచ్చిందిప్పుడు.

అప్పన్న:—నాకేటిమాట అందరికి వచ్చిపడిపోనాదిబాబు సావు.

శ్యామ:—ఏమిట్రా గొడవ.

అప్పన్న:—గొడవేటిబాబు మండిపోనాది.

శ్యామ:—ఏమిట్రా.

అప్పన్న:—అన్నీను.

శ్యామ:—ఏమిటయింది.

అప్పన్న:—చుట్టముక్క కాన్డబ్బితే కాడపడేసేవోడు నాయాలు. అనాడబ్బు లిచ్చినా పొయ్యాకైనా పెట్టండే.

శ్యామ:—నీ గోలకూలిపోను యిదా !

అప్పన్న:—మీకేంబాబు మారాజులు – ఒచ్చినసావల్లా మాకే వచ్చిపడిపోనాది.

శ్యామ:—(కాఫీత్రాగుతాడు. ఒకగ్రుక్కెడుత్రాగి కప్పు క్రింద పెడుతు) ప్చ్ - చల్లగాయేడిసింది.

అప్పన్న:—నే శెప్పనేదా బాబు మరి యిందాకే పుచ్చుకుంటే సరిపోనా.

శ్యామ:—మరోకప్పు.

అప్పన్న:—బాబు కాఫీ తెమ్మన్నారేటి

శ్యామ:—ఆరోజుల్లో నేను కాలేజీ లెక్చరరుగా పనిచేస్తున్న రోజుల్లో నా దగ్గిర ఒక కుర్రాడుండేవాడు వాడెలాపనిచేశే వాడనుకున్నావ్. నాకు. చాలా పనిచేశేవాడు.

అప్పన్న:—శిత్రం, శిత్రం, యిప్పడీనాగెపోనానుగాని బాబయ్యా నేను శిన్నప్పుడు మాబాగా సేసేవోడని అంతా అనే వోరు బాబయ్యా.

శ్యామ:—ఏడిశావ్.

అప్పన్న:—నేను బాబు నేను.

శ్యామ:—(విసుగుతో) అరెపోవోయ్ గోల.

అప్పన్న:—నేనంటే నేను.

(పోస్టుఅని టెలిగ్రాం బంట్రోతు టెలిగ్రాంయిచ్చి కాగితంమీద సంతకం పెట్టించుకుని వెళ్ళిపోతాడు)

శ్యామ:—(టెలిగ్రాం చదువుతాడు) స్టార్టింగ్ టునైట్ రామా రావు. ఎందుకీటెలిగ్రాం, యీ రావడమేమిటి అప్పన్నా వాసుని పిలు.

అప్పన్న:—సిత్తం (అని వెళ్ళి వాసుతో తిరిగి వస్తాడు)

శ్యామ:—వాసు, మీనాన్న వస్తున్నారోయ్. టెలిగ్రాం యిచ్చారు చదువుకో (యిస్తాడు)

వాసు:—(అందుకొని చదువుకొని వెళ్ళబోతూ వుంటాడు)

శ్యామ:—వాసు యిలారా. దా, కూర్చో, రేపు కాకినాడలో సంఘసంస్కరణమీద వుపన్యాసం యిమ్మని ఆహ్వానం వచ్చింది, రేపు మెయిల్లో వెళుతున్నాను. చూడు, రఘుపతి నాయుడుగారి వర్కూ, వీరేశలింగం పంతులుగారి వర్కూ, కాస్త చూడు

వాసు:—నే నెందుకు ?

శ్యామ:—ఆరోజుల్లో నేనుకాలేజీలెక్చరరుగా పనిచేశే రోజుల్లో ఇతరవాళ్ళు, యిలా యెదురు సమాధానం చెప్పేవారుకాదు డిబేట్సులో చండప్రచండంగా మాట్లాడేవాళ్ళు, ఆరోజుల్లో

అట్లా వాళ్లు తయారయ్యారు గనుక నేడు ప్లాట్ఫారమ్స్ మీద ఏకబిగిన లెక్చర్లు దంచేస్తున్నారు. నీవుకూడా అంతవాడివి కావాలి అని నాసంకల్పం.

[illegible]:—[illegible]ండండి వస్తా (అని వెళ్లిపోతాడు)

అప్పన్న:—బాబు ఆయనగారేమో మాశెడ్డిదయిపోతున్నాడు

శ్యాము:—ఏమిట్రా యేమవుతున్నాడు ?

అప్పన్న:—పెళ్లిచూపునాడు వున్నంత వుసారు మన్సికాడి యిప్పుడు నే నేలేదు.

శ్యాము:—ఆరోజుల్లో నేనుకాలేజీలెక్చరరుగా పనిచేసేరోజుల్లో స్టూడెంట్సంటే ఎట్లావుండేవాళ్ళు! ఘాంచి పందెపు గుఱ్ఱాల్లాగా నిగనిగలాడ్తు వుండేవాళ్లు.

అప్పన్న:—బాబు అమ్మగోరు, -

శ్యాము:—ఆ, యే !

అప్పన్న:—యేటున్నాది.

శ్యాము:—యేమిట్రా ?

అప్పన్న:—మరిగయితే వత్తా (అని వెళ్లిపోతాడు)

శ్యాము:—ఒరేయ్, అప్పన్నా.

(తెర పడుతుంది)

—

4 వ రం గం

(కుమార్, రాజు, శోభ, సినిమానుంచివస్తూ)

కుమార్:—నెల్, మిష్టర్ రాజు, నిజంగా యీా సినిమాలు యెందుకు నిర్మిస్తున్నారోకాని, వేష్టాఫ్‌మనీ,

శోభ:—అదేమిటి కుమార్, అలాఅంటావ్ వుయ్‌మస్టుగివ్ థాంక్సుటు దెం.

కుమార్:—వ్హాయ్ ?

శోభ:—వుయ్‌హావ్ స్టడీస్ ఎ లాట్ ఫ్రం దెం, వుయ్‌హావ్ లెర్న్‌డ్ ఎ ఫాషన్ ఫ్రం దెం, వుయార్ మువింగ్ యీాచ్ యించ్ ఫ్రం దెం. దేఆర్ ది ఫోర్ ఫాదర్సు ఆఫ్‌అజ్.

రాజు:—(చప్పట్లుకొట్టి) కుమార్ ముక్కు—మూాసుకుని జపం చెయ్యి.

శోభ:—ఎందుకు !

రాజు:—ఎందు కేమిటి చూాస్తే యింగ్లీషు సినిమే చూాడాలి నేర్చుకుంటే విజ్ఞానం అక్క—డినుంచే నేర్చుకోవాలి.

కుమార్:—నిజమే ?

శోభ:—ఒకవంక ఒప్పుకుంటు, మరొకవంక విమర్శించుతా రెందుకు.

కుమార్:—దేశంఅంత విజ్ఞానవంతంగా లేదు.

రాజు:—నువ్వొక్క—డనుంచి కొల్చావ్.

కుమార్:—ఒక మూాలనుంచి,

రాజు:—మరోమాటలనుంచికొలు, అజ్ఞానంకంటే విజ్ఞానమే ప్రబలంగావుంది నేడు భారతీయుల మొత్తంమీద, నైంటీఫైవ్, పర్సెంటు అంతా విజ్ఞానవంతులే. వీళ్లందరికి యీ విజ్ఞానం ఎలా కలిగిందంటే, త్రీ చీర్స్ సినిమాస్, అని అనాలి. చలన చిత్రకళకు భారతీయులమైన మనమంతా జోహార్లివ్వాలి.

శోభ:—హాలీవుడ్ వున్నతస్థానం అందుకున్నదంటే యావత్ ప్రపంచంలోను యెందు కనుకున్నావ్!

కుమార్:—మీరిద్దరు ఒకటి - నేనేగా!

రాజు:—అలా ఒప్పుకోను.

శోభ:—బలవంతం ఏమీలేదు. ఏ విషయమైనా మంచిని గ్రహించాలి, దాన్ని అందరు అంగీకరించాలి.

కుమార్:—కాబోయే లెక్చరరుగారు యిప్పుడే లెక్చరిస్తున్నదంచేస్తున్నట్లుందే !

రాజు:—వున్నమాటంటే వులుకెక్కువట శోభాదేవి మాట్లాడినదాంట్లో తప్పులేదు.

కుమార్:—యెవరన్నారోయ్!

శోభ:—అబ్బ, అనవసరంగా టైము వేస్టు చేయకండి.

రాజు:—మాటల్లోనే ఎంతదూరమొచ్చేశాం ఆల్‌రైట్, శోభ షలైగో -

శోభ:—అప్పుడే

కుమార్:—యింటిముందుకొచ్చాం, అప్పుడే లేట్‌అవర్‌టీ అయింది వెళతాం మార్నింగు, కలుద్దాం, గుడ్ బై -

శోభ:—గుడ్ బై

రాజు:—గుడ్ బై

(శోభ వెళ్ళినతరువాత, రాజు, కుమార్ వెళ్లు తారు)

(తెర)

---

5 వ రం గం

(వాసు మంచంమీద పడుకొని వుంటాడు)

అప్పన్న:—(ప్లేటుతో వస్తాడు. బల్లమీదపెట్టి—) బాబు, బాబు, 9 గంటలైపోనాది. ఇంకా తొంగున్నా వేటి బాబు.

వాసు:—(లేవడు అలాగే పడుకొని వుంటాడు).

అప్పన్న:—చిత్రం ఈనాటిబాబుని నేనెక్కడా సూడలేదు. సక్కంగా సదుకున్నాడే, ఏటిచేస్తాడు. ఆ మహాతల్లి మా దొడ్డ యిల్లాలు.నొకిపోనాది. సెట్టంత మొగుడు సెంత నుంటే అవ్వా అదేటో లేనట్టి యేశం కట్టుద్ది.

వాసు:— (వస్తాడు)

అప్పన్న:—బాబు నెగిళారా! నీళ్ళట్టుకొత్తాను. మొగం కడి గెయ్యండి, పలగారం సల్లారిపోనాది

వాసు:—ఫలహారాని కేంగాని. నాకీపూట తలనొప్పిగావుంది ఏమీ అక్కరలేదు కాఫీపట్టుకొనిరా.

అప్పన్న:—అనాగే వుంటాది బాబు

వాసు:—చూడు అప్పన్నా.

అప్పన్న:—ఏటిబాబు.

వాసు:—ఒక్కపని చెప్పుతాను చేస్తావా?

అప్పన్న:—అదేటిబాబు ఆనాగన్నారు. ఈయింటిలో యెవ రేటిసెప్పితే అది సేసేదానికేగా బాబు నానున్నాది.

వాసు:—తెలుసునాకు - కానీ -

అప్పన్న:—సందేహాంవద్దు బాబు - సెప్పెయ్యండి.

వాసు:—నా కోపని చెయ్యాలి నీవు.

అప్పన్న:—ఆనాగే బాబు.

వాసు:—వుత్తరం యిస్తాను పట్టుకెళ్ళి పోష్టులో వెయ్యాలి.

అప్పన్న:—అదేటిమాట బాబు, దీనికి నన్ను ఏటోయిదినాగు అడుగుతారేటి బాబు. నిముషాలమీద యెల్లి వత్తాను.

వాసు:—అట్లాగే చేస్తావని నాకు తెలుసు. కాని యిదియెవ్వరి కంటా బడగూడదు.

అప్పన్న:—నరమానవుడి కంటబడకుండా సేసొత్తాను బాబు.

వాసు:—అయితే యిందా (మంచంకిందవున్న వుత్తరం తీసి యిస్తాడు. అప్పన్న పట్టుకొని వెళ్ళిపోతాడు లోకం నన్ను చూచి గేలిచెయ్యని - నే నెందుకు ఝుడియాలి. నేను చేస్తున్నపని తప్పుకాదు. నన్నామె కొన్నది కొన్నందుకు తన హక్కును నిలబెట్టుకొన్నది. కట్నం ఆశించిన తండ్రికి యింతకన్నా యేంకావాలి. నన్నో పశువనుకొనినా ద్వారా

సంచులు నింపుకుందామనే నిశ్చయించాడుగాని - నాజీవితం యే విధంగా తయారుఅవుతుందో చూచాడా. కనీసం వూహించనన్నా వూహించాడా, ఎవరితప్పు? డబ్బిచ్చి కొనుక్కున్న నాభార్యదా? డబ్బుకాశించిన నా తండ్రిదా! ఎవరిది? ఎవ్వరిదీకాదు తప్పు.

(శోభ వస్తుంది.)

శోభ:—మీదెందుకు తప్పు?

వాసు:—నీకు భర్తనైనందుకు.

శోభ:—అందులో తప్పేముంది.

వాసు:— నీవంటి అగర్భ శ్రీమంతురాలికి - నీవంటి గర్వ...

శోభ:—ఆయాస పడుతున్నారు.

వాసు:—పడాల్సినంత యేమీ లేదు.

శోభ:—ధనవంతురాలి బిడ్డగాపుట్టటం తప్పా?

వాసు:— అని నే నను.

శోభ:—మరెందుకు మీకీ ప్రయాస?

వాసు:—కొంచం వివేకంగూడా వుండాలంటాను.

శోభ:— లేకుండా నే నేంచేశాను.

వాసు:— ఇదంతా యేమిటి?

శోభ:—అదే అంటున్నాను యేం చేశానని.

వాసు:—ఒకళ్లుతప్పుచేస్తే దానికి మరొకళ్ళా శిక్ష?

శోభ:—తప్పెవళ్ళుచేశారు శిక్షయెవళ్లు అనుభవిస్తున్నారు.

వాసు:—కట్నం తీసుకొన్నది మాతండ్రి.

శోభ:—వివాహంచేసింది మాతండ్రి.

వాసు:—కట్నం యిచ్చింది మీతండ్రి.

శోభ:—పుస్తెకట్టింది మీరు.

వాసు:—అవును, కాదని నే నను.

శోభ:—కట్నంయిచ్చిందిమానాన్న, పుచ్చుకొన్నది మీనాన్న.

వాసు:—కట్నంయివ్వద్దని చెప్పలేకపోయావా ?

శోభ:—కట్నంతీసుకోనని ఆనాడే చెప్పలేకపోయారా ?

వాసు:—ఆ విషయం నాకు తెలియదు.

శోభ:—కట్నంయిచ్చినట్లు నాకూ తెలియదు.

వాసు:—నీ వాక్కని నన్ను తీసుకోరావడం తెలుసు.

శోభ:—తెలిసి చేసినపని.

వాసు:—ఇదేనా స్త్రీ ధర్మం.

శోభ:—ఎవరిధర్మాన్ని వారు నిర్వర్తించుకోలేక యితర్లని నిందించడం ప్రతివారికి తేలిక.

వాసు:—నిన్ను నిందించేదేముంది.

శోభ:—ఆడుతున్న మాటలు. డబ్బుగలదాన్నిఅయి పుట్టడం తప్పా ? యీ డబ్బుకోసమేగా ఆసించి కట్నం రూపంలో పదివేలూ పుచ్చుకున్నది. అప్పుడీవిజ్ఞానం యేం అయింది. మీరు చదివినచదువేం అయింది ? స్త్రీ అంటే ఆటబొమ్మని తలిచారా ? స్త్రీ కూడా రక్తమాంసాలతోనే పుట్టిందని మరిచిపోయారా ? మీరు ఆడినఆటకు తాళంవేస్తే వక

యంత్రాన్ని అని తలిచారా? రాచిరంపాన పెట్టాలని చూచారా? అందుకే నేనీపనిచేశాను. స్త్రీ కేవలం మీరాడించినట్లుఆడే కీలుబొమ్మకాదని నిరూపించదలిచాను. నేను చేసినపని ధర్మసమ్మతమైనదేనని పూర్తిగా విశ్వసించాను.

వాసు:—ఆ ఉక్రోషంలోనే నన్నునీవు నేడు కీలుబొమ్మను చేశావు. ఈ విధంగా నామీద ప్రతిక్రియ జరుపుతున్నావు. నేనీనాడు యంత్రాన్నా? కాదు. యీ నాడు నేనో బొమ్మనా? కాదు నేనీనాడు నీకు యేమీకాదు. నీవు 10 వేల రూపాయలకు బజారులోకొన్న మట్టిబొమ్మను. ఆ బొమ్మకు జీవాలులేవు. యీ బొమ్మకుమాత్రం జీవాలున్నాయి. యింతే తేడా.

శోభ:—మిమల్ని యిక్కడ యెవ్వరూ నిర్బంధించడం లేదు

(అప్పన్న గబగబా వస్తాడు.)

అప్పన్న:—బాబు నాన్నగారొచ్చారు.

(శోభ వెళ్ళిపోతుంది. అప్పన్నా వెళ్లిపోతాడు.)

(రామారావు పంతులుగారువచ్చి వాసును కౌగిలించుకోబోతాడు. వాసు తప్పుకుంటాడు).

రామా:—ఏం నాయినా కులాసాగా వున్నావా?

వాసు:—చాలా బాగా కులాసాగా వున్నాను.

రామా:—ఉత్తరంఅన్నా వ్రాశావుకావేమిరా?

వాసు:—వ్రాయవలసిన విషయాలు యేమీలేవు.

రామా:— నీ క్షేమసమాచారాలు తెలియక మీ అమ్మ కొట్టుకుంటున్నది. లేక లేక నీవొక్కడవు. నీ ఆరోగ్యం తెలియబరుస్తె వచ్చినష్టమేముంది నాయన.

వాసు:—అనారోగ్యంగావుంటే ఉత్తరమే వచ్చేదిగా.

రామా:—వక్కసారి యింటికి వెళ్ళుదాం రా. అమ్మ నిన్ను చూడాలని కలవరిస్తున్నది. సుస్తీకూడా చేసింది. వక్కటే కలువరింతలు. నిన్ను చూడాలని తపిస్తున్నది డాక్టర్లుకూడా నిన్ను తీసుకొనిరమ్మని సలహా యిచ్చారు. వక్కసారిరా నాయనా పోదాం.

వాసు:—వకవుత్తరంఅయినా వ్రాశారుకారేం?

రామా:—అదేతగ్గుతుం దనుకున్నారు. రోజులు గడుస్తున్న కొద్దీ రోగం యెక్కువే అవుతున్నది గాని తగ్గటంలేదు. సంధికూడా పుట్టింది. వక్కటే పిచ్చివాగుడు. రానాయినా పోదాం.

వాసు:—అందాకా యెందుకు వూరుకున్నారు?

రామా:—మందులు యిస్తూనేవున్నారు. నిన్ను చూడందే అది వక్కనిముషమైనా వుండలేదామె. పెళ్ళిఅయి నాలు గేండ్లు అయినా వక్కసారైనా రాకపోతివా యె. నీ మీద మమకారంచేత మంచంపట్టింది. ప్రతినిముషం నిన్ను చూడాలనే తపిస్తున్నది రా నాయినా పోదాం.

వాసు:—ఆనిడ్ని వక్కతినీ వదలేసి యెందుకువచ్చారు?

రామా:—నీకోసం నాయనా. నిన్ను తీసుకొనివెళ్లుదామని.

వాసు:—ముందు వెళ్ళండి ఆవిడ్ని వదిలేసి వచ్చేశారు. ముందు ఆవిడ క్షేమసమాచారాలు చూడండి పదండి.

రామా:—రానాయనా నీవు?

వాసు:—నాన్నా నాకాభాగ్యంలేదు. నన్నామెకన్నది నేనామె గర్భవాసాన పుట్టాను. ఇదే మాయిద్దరికీవున్న సంబంధం. ఆమెకు నేను కుమారుడ్ని నాకామెతల్లి. యిదే యీజీవితంలో శాశ్వతంగా నిలిచేది. అంతే నాకూ – ఆమెకు – ఆఖరికి నీకూనాకుఋణం తీరిపోయింది. నే నేవిధంగా రాను నాన్న. రాలేను. ఈ జీవితంలో పుత్రుడైపుట్టి నాధర్మాని. నేను నా మాతృదేవిపట్ల నిర్వహించుకోలేని దరిద్రుడ్ని, ఆవిడ్ని చూచేశ క్తిలేని అసమర్థుడ్ని. నాన్నా నీవుపో. వెళ్లు ఊ. తొందరగావెళ్లువాన్న. అవిడ్ని చూడువాన్న వెళ్ళు నాన్న.

రామా:—నీవు లేకుండా నేను వెళ్లి చేసేదేముంది నాయనా. నిన్ను చూస్తైనా ఆమె ఆత్మతృప్తి పొందుతుంది. పోయే ప్రాణాలు నిలుస్తాయి రా నాయనా.

వాసు:—రాలేను. రాను. రావటానికి వీలులేదు.

రామా:—నీవంటే అంతపడి చచ్చిపోతూవున్న నిన్ను గన్న తల్లి మీద నీకుండేప్రేమ యిదేనా.

వాసు:—అవును యింతకన్న ఏముందినాన్న. చాలు నాకీ ప్రేమ చాలు. నేను రౌరవాది నరకాలు అనుభవించు తాను. సంతోషంతో అంతకన్నా నాకొచ్చే మెప్పుగాని, సద్గతులుగాని ఏమున్నాయినాన్న.

శ్యామ:—నీవింత నిర్దయుడవవుతావా!

వాసు:—(పిచ్చిగానవ్వి) నాన్నా ఏమన్నావు. నిర్దయుడ్నా నేను. (మళ్లీనవ్వి) కాను, కాలేను.

శ్యామ:—కన్నతల్లి అవసానదశయందుంటే, రానంటావు. యిదేనా పుత్రప్రేమ.

వాసు:—నిన్న చెప్పాను. యిందాకనే చెప్పాను. నాపుత్రప్రేమ అంటే యేమిటో, నాకూ మీకూవున్న సంబంధం అనేది ఏమిటో.

శ్యామ:—తల్లిని చూడటం కనీసధర్మం.

వాసు:—ధర్మాలు నాకుతెలుసు.

శ్యామ:—దేశానికంతకు ఒకమతము—నీకోమతమన్నమాట.

వాసు:—ఔను. దేశంలోవున్న ప్రజఅంతా ఒకెత్తు- నేనొకడ్ని ఒకెత్తుగనుక.

శ్యామ:—కర్మకూడ చెయ్యవన్నమాట.

వాసు:—నాకర్మకాలినప్పుడు యితరులకర్మ నేనేంచెయ్య గలను నాన్నా.

శ్యామ:—ఛీ, దరిద్రుడా నాన్నా నాన్నా అని యెంతతియ్యగా మాట్లాడుతావురా.

వాసు:— అవును నీయంత తియ్యగా తడిగుడ్డలతో గొంతుక కోయడం నాచేతకాదు.

శ్యామ:—నేనేంచేశాను.

వాసు:—ఏం చెయ్యాలేదో చెప్పు.

శామ:—నీయిష్టమొచ్చినట్లు చదివించడం తప్పు. నవమాసాలు మోసి కనడంతప్పు. పెంచి పెద్దచేయడంతప్పు, ఒకయింటి వాడ్ని చేయటం అంతకన్నా తప్పు. పచ్చకామిర్లవాడికి ప్రపంచంఅంతా పచ్చగానే కనబడుతుంది. యీరోజున పెద్దలతప్పులు యెన్నగలశక్తివచ్చింది, నవమాసాలుమోసిన కన్నతల్లి చేదయింది. పలుకష్టాలుపడి పెంచి పెద్దచేస్ని తండ్రి దుర్మార్గుడు. ఆహా, ఏంలోకం. లోకంలోవున్న అందరు కొడుకులు తమతల్లిదండ్రులపట్లను అంతఅసభ్యంగా మాత్రం ప్రవర్తించరని తెల్సుకో. వంట్లోవున్న అహం యింతచేస్తుంది. అన్నీవుడిగిపోయినతరువాత పశ్చాత్తాప పడుతావు. జాగ్రత్త. తల్లి అవసానదశలోవుంది. కడసారి కోరిక చెల్లించు పుత్రుడవయినందుకు. అది కనీసధర్మం.

వాసు:—(పెద్దగానవ్వి) నాన్న నేనేమి నీవద్ద నీతులునేర్చుకో నక్కరలేదు. నాగతి నాకు తెలుసు.

శామ:—తెలిసే కన్నతల్లిని అవసానదశలో క్రుంగి కృశిస్తున్న తల్లిని చూడడం నిరాకరిస్తున్నావన్నమాట. లోకులువింటే నవ్విపోతారు.

వాసు:—నాన్న, నాకు లోకులతో పనిలేదు. లోకులునవ్వి పోతారని, లోకులనుకుంటారని, ఝడియటందేనికి నాన్న?

రామ:—చేసినతప్పుకు.

వాసు:—నేనేం తప్పుచేశానునాన్న ?

రామ:—తల్లిని- ఆగాలో [illegible] కష్టప్రాణాలతో వున్న దాన్ని- చూడ కుండావుండటంలో [illegible] నీచర్యలను మన్నిస్తారా? నీవు చేసేపని తప్పుకాదు.

వాసు:— నాన్న, నాచర్యకేనా- నీచర్యకుకూడానా ?

రామ:—నేనేంచేశాను ?

వాసు:—అదేఅడుగుతున్నాను నీవేంచెయ్యలేదూఅని.

రామ:—తెలిసినంతలో నేనేమి చెయ్యలేదే ?

వాసు:—యితరుల తప్పులు ఎన్నటంలో అందెవేస్తారు. తమ తప్పులు తాము తెలుకోలేరు.

రామ:—అదేనయ్యా చెప్పు నేచేసినతప్పు దిద్దుకుంటాను. యీ రోజున తండ్రితప్పులెన్నే పుత్రుడు దొరికాడు. కొడుకులెన్నే తప్పులు తండ్రులు దిద్దుకునేకాలంవచ్చింది. కాలం.

వాసు:—(నవ్వి) నాన్న యిప్పుడు నీనా తప్పులెన్నుకునేకాలం కాదు. ముందు యింటికివెళ్లి ఆవిడస్థితిచూడు. నాన్న యెక్కువ తప్పుచేసినవాడవవుతావు. నడు ఊఁ నడు.

రామ:—చెప్పవయ్యా నాతప్పు.

వాసు:—నాన్నా నామాటవిను నీవు తక్షణం బయలుదేరి వెళ్లు.

రాము:—నీవు రావన్న మాట.

వాసు:—రానని ముమ్మాటికి చెప్పుతున్నాను రాలేను.

రాము:—ఎందువల్లనని అడుగుతున్నాను.

వాసు:—రావటానికి వీలులేదు గనుక.

రాము:—అదే యెందుకు వీలులేదంటున్నాను.

వాసు:—చెప్పినా నీకర్థంకాదు గనుక.

రాము:—అర్థంచేసుకునే స్థితిలోనే వున్నాను.

వాసు:—నాన్నా ముందు నీవువెళ్లమని చెప్పుతున్నాను.

రాము:—నే వెళ్లడం అలావుంచు, నీ వెందుకున్నావో చెప్పు. నీపట్ల మేం చేసిన అపరాధంఏమిటో చెప్పు ఎందుక మాపై యీ విధంగా అంత కట్టావో చెప్పు.

వాసు:—నాన్న వెళ్లునాన్నా అక్కడ ఆవిడకెలావుందో.

రాము:—వెళ్ళుతా, వెళ్లక యిక్కడే వుండను వెళ్ళుతా. ముందు యీ సంగతిచెప్పు యెందుకురావో.

వాసు:—నాన్నా నన్ను ఏవిధంగా రమ్మనమన్నా వునాన్నా.

రాము:—ఏం నాయనా ఎందుకంత బాధపడుతున్నావు. చెప్పు నాయనా చెప్పు.

వాసు:—నాన్న. నాన్న.

రాము:—చెప్పునాయనా

వాసు:—అమ్మకెలావుందో, నీవు వెళ్ళునాన్న.

రామ:—నీవురాకపోతే యిక్కడనుంచి కదలను.

వాసు:—నీవిక్కడనుంచి కదలకపోతె అక్కడ ఆవిడ ప్రాణాలు కాస్త హరి అంటాయి.

రామ:—నీవులేకుండా వెళ్ళినా ఆవిడకా రాతతప్పదు.

వాసు:—అని నీ మూర్ఖపు పట్టుదలతో అక్కడ ఆవిడ ప్రాణాల్ని నిలువున తీస్తావన్నమాట.

రామ:—నీవెంతమంది ప్రాణాలను వుసురు పెడుతున్నావో చూచావా ?

వాసు:—నీవా? నేనా? నీ మూలకంగా అక్కడ ఆవిడ ఇక్కడ నేను......

రామ:—నామూలకంగానా—

వాసు:—అవును నీ మూలకంగానే.

రామ:—ఆ! ఏమంటున్నావు.

వాసు:—వున్నదన్నాను. అక్కడ ఆవిడ దక్షతలేక ఈనాడు హరి అనబోతున్నది. ఇక్కడ నేను నీ మూలకంగా ఏనాడో హరి అన్నాను.

రామ:—నా మూలంగానే!

వాసు:—ఔను. నీ మూలకంగానే. డబ్బుకాశించి కట్ణం అనే పేరుతో సంచులు నింపుకొని నా ప్రాణాలుతీశావు. నాగొంతుక నులిమావు. ఒకనిండుప్రాణాన్ని బానిసలా విక్రయించావు. నీవుచేసిన చేతకు యిటు నేను, అటుఅమ్మా...

రామ:—ఆ......

వాసు:—నీకు అభిమానం లేదా ? నీవు మానవుడవా, రాక్షసుడవా, కన్నకొడుకును డబ్బుకు అమ్ముకున్న నీవు నేడు ఒక నిండు ప్రాణాన్ని తీయటానికి జంకవు నీవు.

రామ:—ఏమన్నావ్!

వాసు:—వున్నదే అన్నాను. లేనిదికల్పించడంలేదు.

రామ:—నిన్ను నేను డబ్బుకు బానిసగా అమ్మానా ?

వాసు:—ఔను. అమ్మావు. యీ రోజున నే నీయింట బానిసను. అస్వతంత్రుడ్ని. కన్నతల్లి అవసానదశలోవుంటె చూడనోచుకోని ఆ సమర్థుడ్ని. ప్రాణాలువుండికూడా లేని మట్టిబొమ్మను.

రామ:— ఆ —

వాసు:—వెళ్లు-ఊ-వెళ్లు-ఆవిడ్ని అయినా కాపాడు. నీ మూర్ఖత్వానికి ఆమెనుకూడా బలిచెయ్యకు. నడు-ఊ-నడు.

రామ:—ఇంతేనా నీవురావా?

వాసు:—నన్ను ఏనాడు కట్నం అనేపేరిట వీళ్లకొన్నారో ఆ నాటితోనె నీ నా సంబంధం తీరిపోయింది. పో, వెళ్ళు నా కోసం యిక్కడ అనవసరంగా కాలం వ్యర్థపుచ్చకు. ఆప్రాణాన్ని కాపాడు.

రామ:—నీవురావా ?

వాసు:—రాను. నేనే కావాలనుకుంటే కట్నంకింద తీసుకున్న ఆ పనిచేసే పాళ్ళిచ్చినా చెరవిముక్తి చెయ్యి?.

శాస్త్రి:—అంతేనా,

వాసు:—ఆ, అక్షరాల అంతే, ఉ. నడు. ఆవిడ్ని అమ్మనుచూడు, ప్రతికే పూర్గంగూడు. నడు. నడు...

(తెర)

---

6 వ రం గం

(అప్పన్న చేతిలో గ్లాసు పట్టుకొని)

బాగున్నది కాఫీకాడ్నించి అందియ్యాల కాబోలు, అనేటో ఉన్న మూరాజులు వుర్యోగాలేటి. ఊరా, నే నెప్పుడు సూడనేసు. అల్ల ఆడకూతురు వుద్యోగ మెట్లో నాకెరుకనేను. మొగుడేటో యింట్లో ముండనాగు కూచో బెట్టి టెంగురంగా అంటు తిరుగుతాడిపదా యీఅమ్మ సిగ్గ నేను కాబోసు. ఎవళ్లో వత్తున్నారు. ఎవళ్లు—

(వాసు చేతిలో కూరలసంచీతో తలాంచుకుని వస్తాడు).

అప్పన్న:—బాబు !

వాసు.—(తలెత్తి) ఏమిటి అప్పన్నా?

అప్పన్న:— అదేటిబాబు నేనున్నానుగాను, నేతేనేటి. కూర లట్టుకొత్తున్నారేటి బాబు.

వాసు:—ఫరవాలేదు. మనయింట్లోపనులు మనంచేసుకోక ఎవరు
చేస్తారోయ్ ?

అప్పన్న:—కాఫీతెస్నన్నారమ్మగోరు. యెళ్లిపోవత్తున్నాను.

వాసు:—ఆఫీసుకెళ్లాలిట— అందుకు తొందరగా వంటకావాలట—
యింట్లో ఏమీలేవు తెస్తున్నాను.

అప్ప:—బాబు మాదొడ్డయిల్లాల్ని కట్టుకున్నావయ్యా. నేనయి
తేనా సిలతీసి ఆసెంప యీసెంప వాయించేవోడ్ని.

వాసు:—అప్పన్నా ముయినోరు. అనవసరపు సంగతులు.

అప్ప:—నీమీదున్న అభిమానం అలాగనిపించిందిగాని నాకెందు
కోలె యీగోల. బాబుయీ బాదలు పడకపోతే యెళ్లిపో
గూడదు ?

వాసు:—అప్పన్నా !

అప్ప:—బాబు నిన్ను సూత్తె నాకేడుపొత్తున్నది. సక్కంగ
సమువుకున్నోడివి నీకేటిబాబు యీఅవత.

వాసు:—వస్తా (అని వెళ్లిపోతాడు)

అప్ప:—మాసెడ్డభిమానం. యెల్లిపోనన్నా యెల్లిపోడు.
నానున్నా అడ్డమయిని చాకిరి చేత్తాడు. మామంచోడె.
వోరికిపోనాది మాశెడ్డిల్లాలు. పానానికి సుఖంనేదు. ఏటి
శాత్తాడు. కర్మ ఆ బెమ్మరాశినరాత ఏటయితాది. కర్మరా
బాబు కర్మ.

అమ్మ సీతమ్మ, అమ్మ సీతమ్మ
నీవయిన కాపాడవోయమ్మ, అమ్మ (వెళ్లిపోతాడు).

---

7 వ రంగం

(రామారావుపంతులు యిల్లు. మంచంమీద వాసుతల్లి పండుకొని వుండును. రామారావు వస్తాడు. కండువా వంకెను తగిలిస్తూ)

రామ:—యింకెక్కడికొడుకు. వాడికి మనకు ఋణం తీరిపో యింది. యింకవాడు మనకు దక్కడు. తల్లికి ప్రాణంమీదికి వచ్చింది రమ్మన్నా రాండే.

తల్లి:—ఉ... అబ్బా... అమ్మా.

రామ:—దీని జబ్బుచూస్తె నయమయ్యేటట్లు కనబడలేదు.

తల్లి:—నాయన రాలేదా ? ఇస్, అబ్బా, అబ్బా,

రామ:—వస్తాడు. తప్పకుండా వస్తాడు, రాకేంచేస్తాడు. చూస్తా ఎలారాడో చూస్తా.

తల్లి:—వాడిని కళ్లారాచూచి ప్రాణం విడుద్దాం మనకుంటున్నాను.

రామ:—నీప్రాణాలు నాప్రాణాలు హరీఅన్నా రానని ఖచ్చితంగా చెప్పాడు. యేంవస్తాడు. రాడు, ఎప్పటికి రాడు.

తల్లి:—యిస్ అబ్బా రాడా ! నాతండ్రిరాడా !

రామ:—ఏంవస్తాడే వాడంత రాయిచేసుకొని మాట్లాడు తుంటేను. రాడు.

తల్లి:—ఇంతేనా - రాడా - రా...డా - (అని ప్రాణాలు వదిలేస్తుంది).

రామః__ఏంచేశావే. ప్రాణములు వదిలేశావా. ఓరిదేముడా నానెత్తిమీద యెంతఖర్మం కాల్చావురా! (అటుఇటుకదల్చి) ఇహలాభంలేదు ప్రాణాలువదిలి వేసింది. ఇంకేంటిదారి... వాసు! నేను చేసిందాట్లో తప్పేమిటి? నీక్షేమంకోసం నీకోసం కట్నం అడిగాను. సంతోషంతో యిచ్చారు. ఆనందంతో పుచ్చుకున్నాను. యింతమోసం జరుగుతుందను కున్నానా వాసు. నీవెందుకు రానన్నావో నాకర్థమౌతుంది. నీవన్నట్లు అటు నిన్ను యిటు మీఅమ్మను కష్టపెట్టాను. ప్రాణాలున్నా నిన్ను ప్రాణంలేని బొమ్మను చేశాను. పశు వును అమ్మినట్లు అమ్మాను. చూస్తూ చూస్తూ నామూర్ఖ త్వంవల్ల మీఅమ్మప్రాణాలు తీశాను. నీకోసం మీఅమ్మ ఎంత కలవరించిందో నేను నాకళ్ళారా చూచాను. నీ ఆనందంకోసం అనుకున్నాగాని నీమనఃక్లేశంకోసం అనుకో లేదు. పాపిష్టిడబ్బు. డబ్బు మనల్ని ఉద్ధరిస్తుందా. వద్దు మన కొద్దు. ఆపదివేలు వడ్డీతోసహా ఆమహాశక్తికి సమర్పించన కొడతాను. నీబాధ నివారించుతాను. నాయనా యిందుకా అంతబాధ పడ్డావు. నాతండ్రీ! నీవింతబాధపడతావనుకో లేదురా. నీవు సుఖపడతావనుకున్నాను. యిదుగో (అని యినపపెట్టెవద్దకువెళ్ళి డబ్బుతీసి సంచీలోపోసి) వస్తున్నా! నిన్ను విడిపిస్తా (అని వెళ్ళిపోతాడు).

(తెరపడును)

---

8 వ రం గం

శోభ — రాజు

రాజు:—శోభ కుమార్ రాలేదే యివ్వాళ.

శోభ:—నేను అతనికోసమే Wait చేస్తున్నాను.

రాజు:—తప్పకుండా రోజూ నాకన్నా ముందు వచ్చేవాడు. యివ్వాళ యేదో విశేషం వుండాలి.

శోభ:—ఏముంటుంది ?

రాజు:—మాచ్ వచ్చిందన్నాడు. అందుకుండిపోయాడను కుంటాను.

శోభ:—బైదిబై, నీమారేజి ఎప్పుడు ?

రాజు:—వుయ్ మస్టు వైట్ ఫర్ దట్.

శోభ:—అంటూవుండు అలాగె. "యు విల్ బికం ఏ ఓల్డు ఫెలో".

రాజు:—నెవ్వర్.

శోభ:—మరింకెప్పుడోయ్ ?

రాజు:—నేనో అమ్మాయిని లౌ చేశాను.

శోభ:—"వెరిగుడ్". యింకాయేం తప్పకుండాకానీ.

రాజు:—ఆగుమరి. సాంతం చెప్పనియ్.

శోభ:—గ్రంథం నడిచిందా !

రాజు:—"వైట్ ప్లీస్". సాంతం చెప్పనీ! నేనో అమ్మాయిని ప్రేమించినమాట వాస్తవమే. ఆ అమ్మాయి నన్ను ప్రేమించిందనే అనుకుంటున్నాను.

శోభ:—"దటీజ్ నాచురల్".

రాజు:—కాని నేననుకున్నంత చులకన అవుతుందా యీవ్యవహారం అని చూస్తున్నా.

శోభ:—డైనమోలో పడిందా.

రాజు:—కాదు. కాదు. సెంటుపర్సెంటు కరెక్టు నాతరఫున. అటువైపునుంచి మనకు రెస్పాన్సురాలేదు.

శోభ:—"బాడ్‌లక్".

రాజు:—అలా కాదని నాకు తెలుసు.

శోభ:—కుమార్ అన్నట్లు నీవు వట్టి పిరికిమనిషివి.

రాజు:—నెవ్వర్.

శోభ:—పిచ్చివాడివి కాకపోతే ఆఅమ్మాయి ప్రేమించిందని నీవెట్లా వూహించావోయ్.

రాజు:—అదే చెప్తున్నాను విను ఆ అమ్మాయిచనువు నన్ను అట్లా అనిపించేలా చేసింది. ఎంత సన్నిహితంగా వుంటామనుకున్నావ్.

శోభ:—వూహించివుంటావనుకుంటాను.

రాజు:—ఆచూపులు, ఆనడక, ఆవయ్యారం, అంతానన్ను గురించేనని నేను డిసైడ్ చేసుకున్నాను.

శోభ:—కనీసం ఒకసారైనా నీఅభిప్రాయం చెప్పావా ?

రాజు:—దానికోసమె ఆఅవకాశంకోసమె యెదురుచూస్తు న్నాను. అది యిప్పుడు లభ్యమయింది. శోభ "అయ్ లాయు" నామాట తోసెయ్యకు. నాకు ఎంతఆస్తి వున్నదో నీకు తెల్సు. నేను నీవు కలసి చదువుకున్నాం. నామనస్సంతా నీమీదనే లగ్నమైవుంది. నీమీద ఆశలెన్నో పెట్టుకొని వున్నాను. నామాట తోసెయ్యకు. నీవు వూఅంటె ఈరోజు...

శోభ:—షటప్.

రాజు:—యీఅవకాశంకోసం యింతకాలంనుంచి యెదురు చూస్తున్నాను. యిప్పుడు లభించింది. నన్ను నీవాణ్ని చేసుకో శోభ.

శోభ:—(చాచి చెంపకాయకొడుతుంది).

రాజు:—నీచేతితాపు ఎంతమధురంగావుంది శోభ.

శోభ:—తుచ్ఛుడా! ఏమన్నావ్. ఇదేనా నీస్నేహం. నేనూ వివాహంచేసుకున్నానని, నాకోభర్తవున్నాడని, నేను అవి వాహితను కాదని తెలుసానీకు.

రాజు:— తెలుసు. కాని నీవాభర్తతో సుఖాన్ని అనుభవించడం లేదనికూడ తెల్సు. అతడు నీకంటె ధనహీనుడని తెలుసు. నీసంపాదనమీద ఆధారపడ్డవ్యక్తిఅని తెలుసు.

శోభ:—యీనీచపుబుద్ధితోనే వున్నానన్న మాట.

రాజు:—శోభ నీవీనాడు వున్న స్థానంకంటె వున్నతస్థానంలో వుంటావని చెప్తున్నాను. నేను జమీందారునని మరచి పోవనుకుంటాను. నేను నీప్రేమఫలాన్ని ఆసించి ప్రేమ పూజ చేస్తూవున్న పూజారినని మరచిపోలేననుకుంటాను.

శోభ:— డబ్బు, డబ్బు. డబ్బుకు నేను లొంగిపోతానను కున్నావు బాబోలు నీపిచపుతిలలన్నుకట్టిపెట్టు. సోదరుడనని భావించాను. జాగ్రత్తగావారుు ఆడదాన్ని బలవంతంచేసి నీ యిచ్ఛ కామానికి బలిచేద్దామనుకున్నవు—

రాజు:—శోభ ! నీసౌందర్యాన్ని మరచిపోలేనుశోభ. నిన్ను ఏనాడుచూచానో ఆనాటనుంచి నాదాననవనుకున్నానుశోభ.

శోభ:—నోరుముయ్యి. మరి పిచ్చిదగావాగ్లాడటం మానుకో. బుద్ధిగలిగి ప్రవర్తించు.

రాజు:—నిన్నుచూస్తూవుంటే పిచ్చివాడ్ని అయిపోతానుశోభ. నీవుతిరస్కరించితే నాగతేమిటిశోభ.

శోభ:—ఛీ. దౌర్భాగ్యుడా !

రాజు:—దెబ్బతిన్న లేడిలా నీవుగెంతుతూవుంటే, లేడికన్నుల లాంటి...

శోభ:—(కాలిబూటుతీసి కొడుతూవుంటుంది. వెంటనే కుమార్ వస్తాడు).

కుమార్:—వాట్ యీస్ దిస్.

శోభ—(గబగబవెళ్లిపోతుంది). (తెరపడును).

---

9 వ రంగం

(వాసు గదిలో)

వాసు:— [illegible] లావుంలో చెట్టు తొక్కొడుకు నువ్వు డిగ్గాడ ఆవిడకు [illegible] కెందుకు లేకపోతున్నానే యీ వృద్ధాప్యంలో ఆవిడ్ని కష్టపెట్టుకున్నాడాన్ని. నేను ఆవిడను సుఖపెట్టనైనా చేసుకోలేకపోయాను. ఛీ. యీ బ్రతుకు బ్రతికేందుకు ? చదివినచదువు అడవిగాచిన వెన్నెలయింది. నా స్వార్థత్వం వల్ల కట్నాల అనే పేరిట నాగొంతుక నులిమారు. వన్నెల పిసినకట్ర ఇల్లాలు ఏనాడూ హిందూధర్మాన్ని వదలి పాశ్చాత్యపద్ధతులకు అలవాటుపడ్డానా? ఆనాటినుంచే అంత సంయమనం సుఖధర్మం నేర్పినాడు ఆటనువ్వు నైపోయినాను. ఆ స్వభావన్ని లేనివాణ్ని అయిపోయాను. నేను బ్రతికి ప్రయోజనం?

కట్టుకున్న ఇల్లాలికి కంటకమయ్యాను. కన్నతల్లికి దూరస్థుణ్ణి అయ్యాను. తండ్రికి భారమయ్యాను. నేను బ్రతికి చేసేది ?

ఎందుకూ నా బ్రతుకు ?

యీ బ్రతుకు బ్రతికేకన్న చచ్చిపోతే ? ఎవరికి బాధ్యం చాలి ? నావల్ల లోకానికి వుపయోగంలేదు. లోకంతో నాకేమీ ధర్మాను పనిలేదు.

పాశ్చాత్యవ్యామోహానికి దాసానుదాసులైన ఓభారత సోదరులారా! నా యీ యదార్థజీవితచరిత్ర కనులారా కాంచండి. గ్రహించండి. ఊహించండి. నావలె యెందరు సోదరులు యీవిధంగా పనికిమాలినవారివలె లోకానికి కన బడుతున్నారో చూడండి. వదలివేయండి. పాశ్చాత్య వ్యామోహాన్ని పారద్రోలండి. యీలోకంలో మనినంత కాలం భారతీయుడుగానే మనండి. ఇదే నాఅవసానసందేశం. నాజీవితయాత్రను యింతటితో ముగిస్తున్నాను శలవు.

నాన్నా!

నీ ధనపిశాచికి ఆహుతవుతున్న నేను— నీకు నా కట్టకడ పటి ప్రణామం.

అమ్మా!

నీగర్భవాసాన జనించిన గుడు- నీఋణంతీర్చుకోకుండా తనువు చాలిస్తున్నందుకు నన్ను దూరకు. అవసానదశలో నీమూర్తిని చూచేభాగ్యం లేని నిర్భాగ్యుడ్ని. నేను నీకొడు కును కాదనుకో—

శోభ! ఆలోచించుకో - బాగా - యింకా - మరీయింకా. నీమూర్ఖత్వానికి వకనిండుప్రాణాన్ని- నీ పాశ్చాత్యవ్యామో హానికి వకజీవిని - నీ ధనపిశాచానికి నకమానవశరీరాన్ని - బలిచేస్తున్నావు. ఇంతటితో ఆవు. మరియింక నరబలికోరకు.

మానవత్వం చెంది - మానవరక్తాన్ని త్రాగకు. నీచేతకు నీవు పశ్చాత్తాపపడు. కనులువిప్పి పారచూడు. గ్రహించు.

భగవాన్! అయిపోయిందినాపాత్ర. ఈజీవితరంగంలో నీవుసృష్టిం చినయీపాత్రను ముగించాను. మరింకనాచేత యీరంగంలో నటింపచేయకు. ఈనటన నాచేతకాదు. నన్నునీలోనే అట్టే పెట్టుకో. ఇదిగో - నీదగ్గరకువస్తున్నాను. (డ్రాయరు సొరుగుతీసి విషంసీసా పుచ్చుకొని త్రాగేస్తాడు. కిందపడి పోయాడు. గిజగిజ కొట్టుకుంటాడు. ప్రాణాలువదిలేస్తాడు. శోభవస్తుంది. అటూయిటూచూస్తుంది. వాసునిచూస్తుంది. అతని దగ్గరకువచ్చి),

శోభ:—వాసు. వాసు. ఒక్కమాట. పలుకవేంవాసు. నాతో మాట్లాడటం అసహ్యంవేసిందా. వాసు. సంఘంఅంటే ఏమిటో అర్థంచేసుకున్నాను. వాసు! పాశ్చాత్యవ్యామో హంలోవుండేసారస్యంఅర్థంచేసుకున్నాను. పూర్తిగా నేనునా అవివేకాన్ని గుర్తించాను. నీలోవున్నశక్తిని అర్థంచేసుకో లేకపోయాను. నిజంగా నీవన్నట్లు నేను అంధకారంలోనే నడిచానువాసు. నీమనస్సునెంత కష్టబెట్టానో నేనర్థంచేసు కున్నావాసు. నిముషనిముషానికి పాశ్చాత్యవ్యామోహ పానీయాన్ని త్రాగేనాను- నీఅమృతగుళికలు మ్రింగుడు

పడలేను. అందుకనే నీమనోబాధ పడ్డది యీరోజున గ్రహించాను. నా తప్పు క్షమించు వాసు. సి న [illegible] ది [illegible] జా వాసు డబ్బులో పుట్టాను—డబ్బులో పెరిగాను—డబ్బులోనే యీ వ్యామోహానికి దాసురాలనై నిన్ను త్రో [illegible] పరిచాను. నాశ్రీ తను మరచిపోవాను. నన్ను మాఫుచాసు సేసి నాకు నీ అడుగుజాడల్లో నడుస్తాను భారత నారినై నా ధర్మాన్ని మరచి— నీ అర్ధాంగినైవుండికూడా అవివేకంతో సంచరించాను వాసు. యముడు నాకువిధించే శిక్ష సంతోషంతో అనుభవిస్తానువాసు. వాసు పతినే దైవంగాతలిచి పతిమాటె వరహాలమూటగా యెంచి—పతి అడుగుజాడల్లో నడిచి భారత మాత గౌరవ ప్రపత్తుల యినుమడింపచేసిన పుణ్యాంగనలు పుట్టిన ఈ దేశంలో నేనుపుట్టాను. యుగాలు గడిచిన వారి చరిత్ర సునువర్ణాక్షరాలతో చరిత్రకారులు నాడు రచించినవి నేటివరకు చదువుకుంటున్నాం. వారు నీ [illegible]మయిన పుత్రి కలుగాని మాతా, భారతమాత మేముకా[illegible]మ్మ, చేశ్ని తప్పుకు క్షమించుతల్లి. నీపాలుత్రాగి నీరొమ్మే [illegible]ద్దే నావంటి దౌర్భాగ్య సంతానాన్ని రూపుమాపమ్మ [illegible].

(వాసును పట్టుకుని చూస్తుంది) ఇదేమిటి వళ్ళంతా చల్లగావుంది! ముఖమంతా నల్లగావుంది.! (కదలిస్తుంది) కొయ్యబారి పోయారే! ప్రాణాలులేవా (పరీక్షిస్తుంది) వాసు ఎంతపనిచేశావు వాసు, నీ మనస్సెంత బాధపెట్టానువాసు.

దగ్గఁవున్నంతసేపు నిలోోవున్న సంతోషాన్ని గ్రహించ లేక— పోయాను. చచ్చిపోయిన తరువాత నాలోకలిగిని యీ పరి వర్తన నీ వెట్లాగూస్తావు వాసు. నిన్ను ఆనందపరుద్దామని నిండుసంతోషంతో వచ్చాను వాసు నీవులేకపోయిన తరు వాత నేనుండి ఉపయోగం ఏమిటివాసు, ఇదుగో వస్తున్నా. నీ కాళ్లమీాద పడినా తప్పును మన్నించమని వేడు కుంటూ మన్నిస్తావు. ఉఁ. తప్పకుండా నాకు తెలుసు నీవు నా అంతరార్థయుడవు కావు. సహానశక్తివి నీ. క్షమిస్తావు. నాత ప్పును. వస్తున్నా—వస్తున్నా (అంటు-అటుయిటు చూస్తుంది.) బల్లమీాద వున్నపాయిజను సీసావుచ్చుకుని) అమ్మవారంగా యీ తీర్థం పుచ్చుకుని పరారు అయినావా నానుండి. కాలేవు నేనునుని అర్థాంగిని—నీ కోడె దేహాను లోకం నీవులే నిడే యిక్క డక్క సముఖం వుండను. ఏ తీర్థంతో నీవునన్ను తప్పించుకుని పోదామనుకున్నావో దాంతోనె నిన్ను కలుసు కుంటూ, నీవెంటవుంటూ, శివుడు పార్వతిని తనలో నింపు కున్నట్లు నన్నూనీవు అనుగ్రహించు. నా అర్థభాగం నాకియ్య నవ్వుతున్నావా. వస్తున్నా వాసు. సాహసం చెయ్య లేనని యింకా నవ్వుతున్నావా? తెలుసుకోనంతవరకే తప్పు తెలుసుకున్నాక తప్పుని తెల్లిసి చెయ్యను. వాసు వచ్చే- వచ్చే-(అని గబగబా విషం త్రాగేస్తుంది. వెంటనే క్రింద పడిపోయి ప్రాణాలు వదుల్తుంది).

(అప్పన్న వస్తాడు అటూయిటు చూస్తాడు)

అప్పన్న:—బాబయ్యగోరు. బుల్లిబాబు—అమ్మగోరు యిక్కడే—వుండిపోనారు. యిల్లిదిగోనండి (అని వెళ్ళిపోతాడు. రామారావు చేత్తో సంచితో వస్తాడు.)

రాము:—వాసు! వచ్చావురా! యిదిగో ఆ పాపిష్టిడబ్బు వడ్డీతో సహా పట్టుకొచ్చాను. అది యిచ్చేసి వెళ్ళిపోదాం రా నాయనా వాసు. నీ మాట వినకుండా-నీతో ఆలోచించకుండా—ఎంతపనిచేశారా. దా వెళ్లిపోదాం. దా. (కాలికి శోభతగులుతుంది. వంగి ఇదిగోతల్లి మంచిబుద్ధి చెప్పావు. చదువుకున్నందుకు ధనానికిఆశించి అబ్బాయిని అమ్ముకున్నాననుకున్నావు. నీవెంతచేసు నీడబ్బెంతచేసు.తీసుకొన్నడబ్బు ఇంద (అనిడబ్బును ఆమెమీద కుమ్మరిస్తాడు ముందుకు నడుస్తు)(కాలికి వాసుశరీరం తగులుతుంది) వంగిచేత్తో ముట్టుకుంటాడు, (దగ్గరకూర్చుని) వాసు రా నాయనా వెళ్లిపోదాం. లే ఆ పాపిష్టిడబ్బు వాళ్ళకిచ్చేశాను. పోయింది, మనశని విరగడైపోయింది. లే - నాయనా (అంటు వాసు వంకచూస్తాడు. కదుల్చుతాడు. కొయ్యబారి వుంటుంది శరీరం) వాసు! ముంచనే ముంచావురా కొంప, అనుకున్న పని చేశావట్రా. ఇంక నా గతేమిట్రా. అటు మీఅమ్మను-యిటునిన్ను యెంతకష్ట పెట్టానురా. నీ వన్నట్లు మీ యిద్దరి ప్రాణాలు నేనేరా తీసింది. నేనే! నాకెందుకురాలేదు

రా యీచావు. మీకిప్పుడే నా కండ్లు పండినయిరా. శోభ! యెంతమందిని వుసురుబెట్టావే. నీ ప్రాణానికి ఎంతమందిని బలిచేసుకున్నావే తల్లీ-మహాతల్లీ! శక్తీ! ఆదిశక్తీ! నరబలి పుచ్చుకుంటేనేగాని తృప్తిచెందలేవా. సహనమూర్తి! నీ తృప్తి కోసం ఒక కుటుంబాన్ని నూవ్రులేసంగా పొట్టన-పెట్టుకున్నావే, (పిచ్చెక్కుతుంది) వాసు! మీ అమ్మ ప్రాణాలు వదలిందని నానోటితో చెప్పటానికి వచ్చారా. నీ ప్రాణాలు కూడాపోయి నాయనినాకు చూపిస్తున్నావురా నీవు (నవ్వి) అవును అవును. మీ యిద్దరివే కావురా యింకా ఎంతమంది ప్రాణాలుపోతుండగా చూడాలో. నేనుచూడలేను. చూడను చూచినవిచాలు (వెర్రిగానవ్వి) శోభ! నీవుకాదు వీరిద్దరి ప్రాణాలుతీసింది నేను. నేను. పోలీసులూ రండి పట్టుకోండి. సంకెళ్ళు తగిలించండి. యిద్దరిప్రాణాలు నిలువునతీసిన హంతకుణ్ణి. రండి. వురికంబంఎక్కించండి. (పకపకానవ్వి. గుండెలు కొట్టుకొని) రారూ-రారూ. రండి. మీతుపాకి మడములతో కాలిబూట్ల నాడాలతో - ముంచేతిలాటీకర్రలతో-వుంకు-కత్తులతో నన్ను చిత్రవధ చెయ్యండి. సిద్ధంగావున్నాను. రండి రండి.....

(అప్పన్న, కుమార్, వస్తారు)

అప్పన్న:-బాబు ! యిదేటి ! యీయనకు మతోయిందేటి !

కుమార్:-లేదు, (అనిశోభను, వాసును, చూస్తాడు) (ప్రక్కన వున్న సీసాను చూచి చేతోపట్టుకొని) అప్పన్న! అయిపోయింది. శోభ వాసులు యీ విషం త్రాగి అసువులు

భాశారు. (శోభమీద పడివున్న రూపాయలుచూచి)ఇదే మిటి ? ఈ డబ్బు ఎక్కడిది?

రామః—ఆ. ఏమన్నావు. విషః త్రాగారా! ఇద్దరు చచ్చారా! చాలలా. నేనే ఇచ్చా విషం. నర నరానికీ ప్రాకిపోయింది. రెండు ప్రాణాలు నాబర్చున నాచేతుల్తో తీశా. పట్టుకెళ్లు నన్ను. పోలీసులకు అప్పచెప్పు. ప్రతికంబంమీద నాతల కత్తిరించేలా చెయ్యి.

కుమార్:—అప్పన్నా! పంతులుగారెక్కడ?

అప్పన్న:—నేను బాబు. వూళ్ళోనేను.

శ్యామలః—(వస్తూ) ఆ రోజుల్లో నేను కాలేజీలో లెక్చరరుగా—

అప్పన్న:—బాబు అన్నాగోరు.—

కుమార్:—పంతులుగారు, శోభ వాసులు మనల్ని వదిలేశి వెళ్ళిపొయ్యారు !

శ్యామల:—ఎక్కడను ?

అప్పన్న:—ఎక్కడికేంటి (చేయి పైకిచూపించి) ఆలోకానికి.

శ్యామల:—(వచ్చిశవం చూచి) మంచిపని చేసింది. భర్త తోడిదే లోకం అని భారతీ యత్వాన్ని నిలిపింది. అర్ధాంగి గనక— భర్త ప్రాణాలు వదలగానే తాను వదలి వేశింది.

రామః—(బిగ్గరగా నవ్వుతాడు) మంగంమహాత్.

(తెర)
